# “వేమూరి”“జర్నలిజం” తీరా ఇది

## పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు సందర్భంగా సీనియర్ వైకాపా రాష్ట్ర నేత “చిల్లకూరు”

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 8

“వేమూరి” జర్నలిజం తీరా ఇది అని సీనియర్ రాష్ట్ర వైకాపా నేత చిల్లకూరు సుధీర్ రెడ్డి ప్రశ్నించారు. మండల కేంద్రం పోలీస్ స్టేషన్లో గురువారం మండల పార్టీ అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్ ఆధ్వర్యంలో వైయస్సార్సీపి రాష్ట్ర సీనియర్ నాయకులు చిల్లకూరు సుధీర్ రెడ్డి వైకాపా శ్రేణులతో కలిసి పత్రికా సంపాదకులు వేమూరి రాధాకృష్ణ పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి పార్టీ అధ్యక్షులు శంకరయ్య గౌడ్ మాజీ ఏఎంసి డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్ మాట్లాడుతూ అమరావతిరాజధాని విషయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిమావిగన్ ప్రతిపాదన సూచన ప్రజలలోకి వెళ్లడంతో కలవరపడ్డ టిడిపి అందుకు తగ్గట్టుగా రాధాకృష్ణతన వార్తలతో వైకాపాపై నిప్పులు చెరిగినేతలపై చేసిన ఆరోపణలు విమర్శలనుతీవ్రంగాఖండించారు.అమరావతి రాజధానినిర్మాణానికి రూ 2400కోట్లు ఖర్చుకాగా తాను సూచించిన మావిగన్ ప్రతిపాదన పదివేల కోట్లతోఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయనితమ నేత స్పష్టం చేశారనిదీనిని వ్యతిరేకిస్తూ టిడిపి పోద్భలంతోరాధాకృష్ణ తనపత్రిక ఛానల్ లోవైకాపా నేతలపైఅభ్యంతరకరఅనుచిత ఆరోపణలు చేయడం పై భగ్గుమన్నారుజర్నలిజం విలువలు కాపాడాలన్నారు.ఈ కార్యక్రమంలోజడ్పిటిసి శేషమ్మ వైకాపా నేతలు టంగుటూరు పద్మనాభరెడ్డి,ఇసనాక రమేష్ రెడ్డి, తలమంచి సురేంద్రబాబుకావల్ రెడ్డి రంగారెడ్డి తూపిలి ఉదయ్ కుమార్ రెడ్డి నెల్లిపూడి సునీల్ రెడ్డి అడపాల అవినాష్ రెడ్డి వేమారెడ్డి సుధీష్ రెడ్డి వేముల శ్రీనివాసులు పామంజి దుర్గ కంజి శ్రీరాములు తోటపల్లి రామాచార్యులు మన్నెం చిరంజీవి గౌడ్ కుల్లూరుశేషకిషోర్ తిరువళ్లూరుఈశ్వరయ్యతిరుపతయ్యవైయస్సార్సీపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు





# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 43వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఏప్రిల్ 09.

నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 43వ వార్షికోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ డా. ప్రవీణ కుమారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో 2025-26 సంవత్సరం గాను కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు దేశ రాష్ట్రస్థాయిలో విశేష ప్రతిభ కనబరిచి బహుమతులు పొందడం జరిగింది. ఈ విషయాలన్నీ పొందుపరుస్తూ కళాశాల విశిష్టతను తెలియజేస్తూ పుస్తక ఆవిష్కరణ జరిగింది. విశేష ప్రతిభ కనబరిచిన అధ్యాపకులను విద్యార్థుల ను ప్రిన్సిపల్ ప్రముఖులు ప్రశంసిస్తూ ప్రతిభ కల్పించిన విద్యార్థులకు ముఖ్యఅతిథులచే బహుమతి అందించడం జరిగింది.అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో సభను అలరించారు. ఈ సందర్భంగా ముఖ్య అ విద్యార్థులకు మరియు వారికి దిశానిర్దేశం




చేసిన గౌరవనీయులైన అధ్యాపకులకు హృదయపూర్వక అభినందనలు. మీ కష్టానికి తగిన గుర్తింపు లభించినందుకు మాకు ఎంతో సంతోష ంగా ఉంది. మీరు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, మీకు శుభాకాంక్షలు అని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని సి. విజయకుమార్ సమర్థవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా ప్రవీణ కుమారి,ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీపెసలజయ రాజగోపాల్,ప్రత్యేక ఆహ్వానితులు కట్టసుధాకర్రెడ్డి, ఎం. రామచంద్ర రెడ్డి, మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్. బాలరాజు, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ హనుమంత్ రావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుబ్బారావు, రోటరీ క్లబ్ సభ్యుడు చంద్ర శేఖర్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రికార్డు సృష్టించిన అదానీ కృష్ణపట్నం పోర్ట్

## 59.22 ఎంఎంటీ సరుకు నిర్వహణ.. 8% వృద్ధి

ముత్తుకూరు: స్వర్ణ సాగరం





అదానీ పోర్ట్స్, స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్ కు చెందిన అదానీ కృష్ణపట్నం పోర్టు 2025--26 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో సరుకు రవాణా నిర్వహించి మరో మైలురాయిని చేరుకుంది. మొత్తం 59.22 మిలియన్ మెట్రిక్ టన్నుల (ఎంఎంటీ) కార్గోను హ్యాండిల్ చేసి గత ఏడాదితో పోలిస్తే 8 శాతం వృద్ధి నమోదు చేసింది. పోర్ట్ చరిత్రలోనే తొలిసారిగా జూన్ 2025లో 5.85 ఎంఎంటీ సరుకు నిర్వహణతో అత్యధిక నెలవారీ రికార్డు నమోదైంది. ఈ విషయాన్ని పోర్ట్ సీఈఓ జగదీష్ పటేల్ వెల్లడించారు. కస్టమర్ ఫోకస్ విధానం, సమర్థవంతమైన నిర్వహణ, ఆధునిక మౌలిక సదుపాయాలు, సాంకేతికత వినియోగం ఈ విజయానికి ప్రధాన కారణాలుగా ఆయన పేర్కొన్నారు. మొత్తం 1071 నౌకలను నిర్వహిస్తూ పోర్ట్ తన సామర్థ్యాన్ని మరోసారి నిరూపించుకుంది. లాటరైట్, సోడా యాష్, రాక్ ఫాస్ఫేట్, ఎల్లో బఠానీలు వంటి కొత్త కార్గోలను చేర్చడంతో సరుకు వైవిధ్యం పెరిగిందని తెలిపారు. అధిక బెర్త్ ఆక్యుపెన్సీ, బలమైన భద్రతా వ్యవస్థ, అత్యవసర ప్రతిస్పందన యంత్రాంగం సహకారంతో నౌక కార్యకలాపాలు సమర్థవంతంగా సాగుతున్నాయని చెప్పారు. ఒకేసారి ఐదు లోతైన డ్రాఫ్ట్ కేప్సైజ్ నౌకలను నిర్వహించే సామర్థ్యాన్ని వినియోగించడం ద్వారా దేశంలోనే ప్రత్యేకత సాధించిందని తెలిపారు. టర్న్రౌండ్ సమయం తగ్గించడం, బెర్త్ ఆలస్యం నివారణ, ఉత్పాదకత పెంపుతో పోర్ట్పై ఖాతాదారుల నమ్మకం మరింత పెరిగిందన్నారు. సరుకు రవాణా సౌకర్యాల విస్తరణలో భాగంగా నిల్వ సదుపాయాలు, రహదారి కనెక్టివిటీ మెరుగుపరిచినట్లు వెల్లడించారు. రైలుమార్గంలో 6006 రేకులు పంపించడం కూడా పోర్ట్ చరిత్రలోనే అత్యధికమని తెలిపారు. ఈ విజయానికి సిబ్బంది కృషి ప్రధాన కారణమని యాజమాన్యం అభినందించింది. వేగవంతమైన కార్గో తరలింపుతో ఖాతాదారులకు సమయానికి సేవలు అందించడం లక్ష్యంగా కొనసాగుతున్నట్లు సీఈఓ తెలిపారు.

# మద్యం సేవించి వాహనం నడపితే జైలు శిక్ష తప్పదన్న సీఐ ఎస్ జయచంద్ర

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నిందితుడికి జైలు శిక్షతో రూ 10000/- జరిమానా

రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 09




రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ (మద్యం సే వించి వాహనం నడపడం) పై నిర్వహించి న ప్రత్యేక తనిఖీలలో ఒక కేసు నమోదు చేయబడినది. ఈ కేసులో నిందితుడు కో ర్టులో హాజరై తన తప్పును ఒ ప్పుకోవటం వల్ల. తిరుపతి స్పెషల్ జ్యుడీషి యల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు 21 రోజుల సాదరణ కారాగార శిక్ష (09-04-2026 నుండి 30-04-2026 వరకు) తో పాటు రూ.10,000/- జరిమానాను విధించారు. నిందితుడి వివరాలు:పేరు: ఎ. ముత్తు మన్వయస్సు: 24 సంవత్సరాలుతండ్రి పేరు: ఎ. రవికుమార్చిరునామా: తిరుపతి మద్యం సేవించి వాహనం నడపకూడదని, రోడ్డు భద్రత నియమాలు పాటించాలని రేణిగుంట పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పై నిరంతరం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# చిట్టేడు పి. హెచ్.సి లో 8 వ పోషణ్ పఖ్వాడా కార్యక్రమం

కోట స్వర్ణసాగరం ఏప్రిల్ 9



8 వ పోషణ్ పఖ్వాడాలో భాగంగా సీడీపీఓ మునికుమారి ఆదేశాల మేరకు కోట మండలం చిట్టేడు పి. హెచ్.సి లో గురువారం తల్లులు, గర్భిణి లకు,వారియొక్క భర్తలకు అవగాహన సదస్సు జరిగింది.ఈ కార్యక్రమంలో మనం తీసుకోవలసిన ఆహారం గురించి డాక్టర్ గారు వివరించడం జరిగింది.సూపర్వైజర్ కవిత 2 సంవత్సరాలలోపు పిల్లలలో బ్రెయిన్ డెవలప్మెంట్ జరుగుతుందని కావున పిల్లలకు మొబైల్ ఫోన్స్ ఇవ్వకూడదు, అలాగే పిల్లలతో సమయం కేటాయించి వాళ్ళతో మాట్లాడాలి,జంక్ ఫుడ్ పెట్టడం వలన పిల్లలలో వూబకాయం, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని కాబట్టి జంక్ ఫుడ్ ఇవకూడదని,పండ్లు, కూరగాయలు,పాలు లాంట్ సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం మంచిదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు,హెల్త్ సూపర్వైజర్,అంగన్వాడీ కార్యకర్తలు,ఎ.యన్.యంలు, ఆశ కార్యకర్తలు, తల్లులు ,వారి భర్తలు పాల్గొన్నారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# పీఎం జీవనజ్యోతి బీమా ద్వారా రూ 2 లక్షలు చెక్కు అందజేత

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 9



మండలంలోని మాచర్ల వారి పాలెం గ్రామానికి చెందిన ఎం మరియమ్మ కుమార్తె హైమావతికి గురువారం జీవనజ్యోతి బీమా క్లైమ్ మంజూరు కావడంతో రూ2 లక్షలు చెక్కును స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ తేజస్విని చేతుల మీదుగా అందజేశారు మరియమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది ఈ విషయమై తోటపల్లి గూడూరు అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ ద్వారాక్లెయిమ్ చేయించారుదీంతో జీవనజ్యోతి పథకం ఈ కుటుంబానికి బాసటగా నిలిచినట్లు బ్యాంక్ మేనేజర్ తేజస్విని తెలిపారు. ఈ చెక్కు పంపిణీ కార్యక్రమంలో అక్షరాస్యతా కేంద్రం కౌన్సిలర్స్ నారాయణ ప్రియతమ్ పాల్గొన్నారు

# రఫీ కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం (100000)

## సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి అందజేత

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 9



మండలంలోని సౌత్ఆములూరు గ్రామానికి చెందిన షేక్ రఫీ 2022 సెప్టెంబర్ 3బైక్ ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సమయంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి స్థానిక నేతలు తెలిపారు గురువారం అల్లీపురంలోని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నివాసంలో టిడిపి సీనియర్ నేత మద్దినగోపాల్ నాయుడు ఆధ్వర్యంలో రఫీ కుటుంబానికి లక్ష రూపాయల చెక్కును అందజేశారు.

# “గిరిజనులు చదవాలి” “ఉన్నత స్థితికి ఎదగాలి”

## కుట్టు శిక్షణ పొందిన గిరిజన మహిళలకు సర్టిఫికెట్లు మిషన్ల పంపిణీ

వెంకటాచలం స్వర్ణసాగరం ఏప్రిల్ 9





గిరిజనులు చదవాలి ఉన్నత స్థితికి ఎదగాలని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు మండలంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్లో 45 రోజులపాటు జ్యూట్ బ్యాగుల తయారీలో శిక్షణ పొందిన నెల్లూరు తిరుపతి జిల్లాలకు చెందిన 30 మంది గిరిజన మహిళలకు ఒక్కొక్కరికి రూ 24000 విలువచేసే జ్యూట్ బ్యాగ్ తయారీ మిషన్లను అందజేశారు ఈ సందర్భంగా శిక్షణ పొందిన గిరిజనులు ఎమ్మెల్యే సోమిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో అత్యంత పేదరికంలో ఉన్న గిరిజనుల లో చైతన్యం రావాలన్నారు ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనుల కోసం అమలు చేస్తున్న పథకాలను మైదాన ప్రాంతాల్లోనూ అమలు చేయాలని ఇటీవల నెల్లూరుకు వచ్చిన జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ ను కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు చల్లా యానాదుల స్థితిగతులను అధ్యయనం చేయడానికి హౌస్ కమిటీ వేయాలని తాను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు సూచించినట్లు వివరించారు ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు స్థానిక నేతలు పాల్గొన్నారు

# వైకాపా నేత భువనేశ్వరి కుటుంబ సభ్యులకు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి పరామర్శ.

ముత్తుకూరు..స్వర్ణ సాగరం



బ్రహ్మదేవి గ్రామపంచాయతీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భువనేశ్వరి వెంకటరమణయ్య మృతి చెందిన నేపథ్యంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మెట్టావిష్ణువర్ధన్ రెడ్డి గురువారం వాళ్ళ కుటుంబ సభ్యులను పరామర్శించారు. భువనేశ్వరి చిత్రపటానికి మెట్ట పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీలో ఎంతో క్రమశిక్షణతో పనిచేసే వారని గుర్తుచేశారు. పార్టీపరంగా ఆ కుటుంబానికి గుర్తింపు కలిగిస్తూ సహకారం అందిస్తామని పార్టీ కన్వీనర్ పేర్కొన్నారు. ఆయన వెంట స్థానిక పార్టీ నాయకులు షేక్ మస్తాన్( అగ్ని) బషీర్ సాహెబ్, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

స్వర్ణసాగరం



# హెల్మెట్ పెట్టు బహుమతి పట్టు పూతలపట్టు సీఐ గోపి

**పూతలపట్టు స్వర్ణ సాగరం ఏప్రిల్ 9**




పూతలపట్టు మండలం రంగంపేట క్రాస్ వద్ద "హెల్మెట్ పెట్టు- బహుమతి పట్టు " అనే ప్రోగ్రాం మీద ప్రజలకు అవగాహన కల్పించి హెల్మెట్ ధరించిన వారితో వారి యొక్క వివరాలని సేకరించి సోషల్ మీడియాలో అప్లోడ్ చేయించడం జరిగినది ఈ సందర్భంగా సిఐ గోపి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలను కాపాడుకోవచ్చు అని తెలిపారు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకునేలా ప్రోత్సహించడంలో భాగంగా హెల్మెట్ ధరించిన వారికి బహుమతులు అందజేస్తూ ప్రోత్సహిస్తామని హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారిపై జరిమానా విధిస్తామని అన్నారు ప్రజల్లో భద్రత చైతన్యం పెంపొందించడం రోడ్డు ప్రమాదాలను తగ్గించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అన్నారు ఈ కార్యక్రమంలో పూతలపట్టు పోలీస్ సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా చిన్న స్వామి జన్మదిన వేడుకలు



**కాణిపాకం, స్వర్ణ సాగరం ఏప్రిల్ 9**

కాణిపాకం ఘనంగా చిన్న స్వామి జన్మదిన వేడుకలను నిర్వహించిన అభిమానులు, కాణిపాకం గాయత్రి గ్రాండ్ చైర్మన్ చిన్న స్వామి పుట్టినరోజు సందర్భంగా అభిమానులు దుశ్యాలవ తో ఘనంగా సన్మానించారు, అనంతరం గాయత్రి గ్రాండ్ లో కేక్ కట్ చేసి కార్యక్రమానికి విచ్చేసిన అభిమానులకు పంచిపెట్టారు, సుధీర్ మాట్లాడుతూ అన్న అంటే నేనున్నాను అంటూ భరోసా కల్పించే వారు ఎవరైనా ఉన్నారు అంటే చిన్నస్వామి అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కాణిపాకం పరిసర ప్రాంత గ్రామంలోని చిన్నస్వామి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ని కలిసిన పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్

## స్వామి వారి జ్ఞాపకను అందజేస్తున్న పూతలపట్టు ఎంఎల్ఏ కలికిరి మురళీమోహన్

**కాణిపాకం, స్వర్ణ సాగరం ఏప్రిల్ 9**



కాణిపాకం మాజీ భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుని మర్యాద పూర్వకంగా కలిసిన పూతలపట్టు శాసనస భ్యులు డాక్టర్ కలిగిరి మురళీమో హన్. భా రత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెం కయ్య నాయుడు , గురు వారం చిత్తూరు ప ర్యటనకు విచ్చేసిన సందర్భంగా శ్రీవరసిద్ది వి నాయక స్వామి వారి తీర్థ ప్రసాదాల శేష వస్త్రం స్వామి వారి చిత్రపటాన్ని వేద ప ండితులచే వేద ఆశీర్వాదాలు అందజేసిన పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ , మరియు దేవస్థానం చైర్మన్ మణి నాయుడు , ఈ కార్యక్రమంలో దేవస్థానం సిఎఫ్ఓ నాగేశ్వరరావు, వేద పండితులు, పూతలపట్టు నియోజవర్గం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ

**రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 09**




రేణిగుంట ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో గురువారం లైన్స్ క్లబ్ ఆఫ్ రేణిగుంట జంక్షన్ వారు గర్భిణీ స్త్రీలకు ఉచితంగా వివిధ రకాల పండ్ల ను డాక్టర్ శ్వేత చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ రేణిగుంట జంక్షన్ అధ్యక్షుడు మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సందర్భంగా గర్భిణీ స్త్రీలకు పోషక ఆహారం అందించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్ర మాన్ని చేపట్టామని అన్నారు. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు అన్న దానం, ఉచిత మెడికల్ క్యాంప్, చిరు వ్యాపారస్తులకు గొడుగులు పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. మునుముందు కూడా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవ చేసేందుకు రేణిగుంట జంక్షన్ లైన్స్ క్లబ్ సభ్యులు సిద్ధంగా ఉంటామని అన్నా రు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కృష్ణవేణి, పీహెచ్ ఎన్ రేణుక, టీబి సూపర్వైజర్ సుమ శ్రీ లక్ష్మి, లై న్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రాజేంద్ర, ట్రెజరర్ కోటేశ్వ రరావు, సభ్యులు నవీన్, మురళి, ప్రభు, గురు మోహన్, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# దుర్వాసన కూపంగా మారిన కనిగిరి మున్సిపాలిటీ

**కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 09**



పట్టణంలోని ప్రభుత్వ గ్రంథాలయం పరిసర ప్రాం తం రోజురోజుకు మురికి కూపంగా మారిపోతూ ప్రజల కు తీవ్ర అసౌకర్యం కలిగిస్తో ంది. గ్రంథాలయం ప్రహరీ గోడ పక్కనే కొంతమంది చెత్తను పారవేయడం వల్ల ఆ ప్రాంతంలో దుర్గంధం వ్యాపిస్తోంది. దీంతో అక్కడికి వచ్చే పాఠకులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.చెత్త పేరుకుపోవడంతో దోమలు విపరీతంగా పెరిగి ఆరోగ్య సమస్యలకు కారణమవుతున్నాయి. అదేవిధంగా పందులు, పశువులు తిరుగుతూ ఆ ప్రాంతాన్ని మరింత అస్వచ్ఛంగా మార్చుతున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు చదవడానికి వచ్చే ప్రదేశం ఇలాగే ఉండటం బాధాకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రంథాలయం వంటి ప్రజలకు ఉపయోగపడే ముఖ్యమైన స్థలంలో పరిశుభ్రత లేకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చెత్త తొలగింపు చర్యలు చేపట్టడంతో పాటు భవిష్యత్తులో చెత్త వేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.అలాగే గ్రంథాలయం పరిసర ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, చెత్త పారవేసే వారిపై జరిమానాలు విధించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎన్యూమరేటర్ సూపరవైజర్శిక్షణ తరగతులు

**కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 09**







రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వారి ఆదేశాల మేరకు సెన్సస్ హౌస్ లిస్టింగ్ పేజీ-I లో భాగంగా ఎన్యూమరేటర్ మరియు సూపర్ వై జర్ లకు హౌస్ లిస్టింగ్ ప్రక్రియపైఓడు రోజుల శిక్షణా తరగతులు తేదీ 07-04-2026 నుండి 09-0402026 వరకు మొదటి బ్యా చ్ సద్వినియోగం చేసుకోవాలి అని శ్రీయుత ఆర్ డి.ఓ మరియు ప్రత్యేక అధికారి వెంకట శివరామిరెడ్డి కనిగిరి పురపాలక సంఘం లోనీ కౌన్సిల్ హాల్ నందు మాట్లాడారు. ఈ రోజు అనగా గురు వారం ప్రారంభం అయిన సెన్సస్ 2027 ఎన్యూమరేట్ మరియు సూపర్వైజర్ శిక్షణా కార్యక్రమాలు కనిగిరి ఆర్.డి.ఓ వెంకట శివ రామిరెడ్డి ప్రారంభించారు. తదుపరి మాట్లాడుతూ జనాభా గణన యొక్క ఉద్దేశాలు, లక్ష్యాలు ఉపయోగాలు వివరించారు. ఇది పు రపాల సంఘం మరియు పౌరుల అభివృద్ధికి ఎంతో ఉపయోగ పడుతుంది అని పేర్కొన్నారు. ఈ శిక్షణా తరగతులను జాగ్రత్త గా విని మే 1 నుండి మే 30 వరకు జరుగు కార్యక్రమం ను జయప్రదం చేయవలెనని తెలిపి ఉన్నారు. ఈ సందర్భం లో మునిసిపల్ కమీ షనర్ పర్వతనేని శ్రీధర్ మాట్లాడుతూ వారికి కావలసిన అన్ని సదు పాయాలు ఏర్పాటు చేశామని, ఏదైని సందేహాలు ఉన్న యెడల తన ను సంప్రదించవలెనని తెలిపారు. శిక్షణ తరగతి యందు ఏదేని స ందేహాలు ఉన్న యెడల ట్రైనర్ ను ఏ సమయము లో సంప్రదించి వారి సందేహాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణ కా ర్యక్రమం ఒక్కో బ్యాచ్ కి 3 రోజుల పాటు జరుగుతుంది అని తెలిపి ఉన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఐ.ప్రసాద్, ఫీల్డ్ ట్రైనర్ నాగసూరి రమేష్, ప్లానింగ్ సెక్రెటరీలు, సచివాలయ సిబ్బంది , సూపర్వైజర్ లు ఎన్యూమరేటర్ తదితరులు పాల్గొన్నారు

# నాలుకలు తెగ్గొస్తాం ఖబర్దార్

## ఆడవాళ్ళ గురించి నీచంగా మాట్లాడితే ఉపేక్షించం



### పూతలపట్టు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్

**ఐరాల, స్వర్ణ సాగరం ఏప్రిల్ 9**

ఐరాల మండలం నాలుకలు తెగ్గొస్తాం ఖబడ్దార్ ఆడవాళ్ళ గురించి నీచంగా మాట్లాడితే ఉపేక్షించం వైయస్ఆర్ సీపీ పూతలపట్టు నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ హెచ్చరిక ,ఆడవాళ్లను దేవతలుగా పూజించే రాష్ట్రంలో భార్యను చెల్లిగా అభివర్ణించి నీచమైన వ్యాఖ్యలు చేసిన ఏబీఎన్ రాధాకృష్ణ రాష్ట్ర మహిళలకు క్షమాపణ చెప్పాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూతలపట్టు నియోజకవర్గ ఇంఛార్జ్ డాక్టర్ సునీల్ కుమార్ డిమాండ్ చేశారు.గురువారం ఐరాల స్థానిక పోలీస్ స్టేషన్‌వద్దకు, పార్టీ నాయకులు, కార్యక ర్తలతో ర్యాలీగా వెల్లి దేశ చరిత్రలో ఎప్పుడూ, ఎక్కడా లేనివిధంగా ఆం ధ్రజ్యోతి రాధాకృష్ణ ఏబీఎన్ లో కొత్త పలుకు పేరుతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని, పార్టీని ముఖ్యంగా పార్టీ నాయకుల భార్యలను నీచ, నికృష్టమైన భాష తో దూషించిన వైనం మీ అందరికీ తెలిసిందే, చేసిన తప్పుకు క్షమాపణ చెప్పకపోగ, మరింత దిగజారి ప్రవ ర్తిస్తున్న తీరుకు నిరసనగా,దీనిపైన ఏబీఎన్ రాధాకృష్ణ పైన, ప్రచారం చేసిన వ్యక్తుల అందరిపైన చర్యలు తీసుకోవాలని కోరుతూఐరాల పోలీస్ స్టేషన్‌లో కంప్లైట్ ఇచ్చి, అనంతరం మా ట్లాడుతూ ఆడ వాళ్ళ గురించి నీచంగా మాట్లాడిన ఏబీఎన్ రా ధాకృష్ణ కావొచ్చు, చంద్రబాబు కావొచ్చు, లోకేష్ కావొచ్చు ఖబడ్దార్ నాలుకలు తెగ్గొస్తామని హెచ్చరించారు.దళిత మహిళ హోంమినిస్టర్ గా ఉన్నప్పటికీ రాష్ట్రం లో దళిత మహిళలకు రక్షణ కరువైంది్నారు. ఎల్లో మీడియా పిచ్చి రాతలు రాస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. భార్యను చెల్లిగా భావించి మళ్లీ పెళ్లి చేయాలంటూ రాధాకృష్ణ చేసిన నీచమైన వ్యాఖ్యలు అత్యంత జుగుప్సాకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇల్లు కూల్చారన్నా, కొట్టారన్నా, మర్డర్ చేశారన్న స్పందించని పోలీసులు ఏబీఎన్ పిచ్చిరాతలపై ఆందో ళన చేస్తుంటే మాత్రం పెద్ద ఎత్తున వందలాది మంది మొహరించార న్నారు. ఈ రాష్ట్రంలో దుర్యోధన దుశ్శాసన పాలన నడుస్తుందని పేర్కొన్నారు. ఏబీఎన్ రాధాకృష్ణ భార్య పుణ్యమంతురాలు కాబట్టే ముందుగా ఈ లోకం విడిచి వెళ్లిపోయిందన్నారు. లేదంటే ఆమె కూడా ఇప్పుడు రాధాకృష్ణ నీచమైన వ్యాఖ్యలను చూసి సిగ్గుపడేద



న్నారు. ఏబీఎన్ రాధాకృష్ణ డౌన్ డౌన్, తక్షణమే మహిళలకు క్షమా పణ చెప్పాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమం లోమాజీ ఎమ్మెల్యే లలిత కుమారి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీఐరాల, పూతల పట్టు, తవణంపల్లి, యాదమరి మండల కన్వీనర్లు బుజ్జి రెడ్డి,శ్రీకా ంత్ రెడ్డి, హరి రెడ్డి, మనోహర్ రెడ్డి,రాష్ట్ర సోషల్ మీడియా సం యుక్త కార్యదర్శి,కిషోర్ కుమార్ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి దోరబాబు,మాజీ కాణిపాకం దేవస్థానం మాజీ చైర్మెన్ మోహన్ రెడ్డి,పూతలపట్టు నియోజకవర్గం లీగల్ సెల్ అధ్యక్షులు సుగుణశేఖర్ రెడ్డి,ఐరాల ఎంపిపి మోహన్,వైస్ ఎంపిపి సురేష్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి సుధాకర్ రెడ్డి,జిల్లా ట్రేడ్ యునియన్ కార్యదర్శి రఘుపతి రాజు, నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు తేజా, ఎస్సి సెల్ అధ్యక్షులు రామచంద్ర ,నియోజకవర్గం పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు ఓబుల్ రెడ్డి,ప్రచార విభాగం అధ్యక్షులు అవుల రమణ,భారతి, ఐరాల, బంగారుపాళ్యం, యాదమరి యువజన విభాగం అధ్యక్షులు హవీష్ రెడ్డి,గజేంద్ర, కార్తిక్ బంగారుపాళ్యం మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజా,ఐరాల మండల ప్రచార విభాగం అధ్యక్షులు భరత్‌నాయకులువిజయ్,మహేంద్ర,సాయి రెడ్డి, జగదీష్, ప్రసాద్, కార్తిక్, పలువురు నాయకులు, మహిళా విభాగం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# గర్భిణీ స్త్రీలకు పోషక ఆహార కిట్ల పంపిణీ

## కార్యక్రమంలో వైద్య అధికారి లక్ష్మి నరసమ్మ

**ఐరాల, స్వర్ణ సాగరం ఏప్రిల్ 9**







ఐరాల మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పి హెచ్ సి ఐరాలలో రెడ్స్ సంస్థ ఆ ధ్వర్యంలో, పోషణ పక్షవాడ పోషణ పక్వడ కార్యక్రమం మరియు ప్రధాన మంత్రి మాతృ త్వ సురక్షిత అభియాన్ కార్యక్రమాల భాగంగా గర్భిణీ స్త్రీలకు పోషకాహార కిట్ల పంపిణీ మరియు గర్భిణీ సంరక్షణపై అవగాహన కా ర్యక్రమం విజయవంతంగా నిర్వహించబ డి ంది.ఈ కార్యక్రమానికి సుమారు 40 మంది గ ర్భిణీ స్త్రీలు హాజరయ్యారు. గర్భిణీ స్త్రీల ఆ రోగ్యం, సరైన పోషకాహారం, నియమిత ప రీక్షలు, రక్తహీనత నివారణ, తల్లి మరియు శిశువు ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐరాల పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డా. లక్ష్మీ నరసమ్మ పాల్గొని గర్భిణీ స్త్రీలకు అవసరమైన వైద్య సూచనలు అందించారు. మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ సిడిపిఓ అధికారిణి నిర్మల కూడా పాల్గొని పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు.రెడ్స్ సంస్థ వ్యవస్థాపకురాలుఫౌండర్ ఉషా కిరణ్ మరియు డైరెక్టర్ థియో స్టీఫెన్స్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ థియో స్టీఫెన్స్ కౌమార దశ బాలికల మెరుగైన ఆరోగ్య సంరక్షణ కోసం ప్రత్యేకంగా అదోలేస్సేట్ హెల్ప్ డస్క్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను అభ్యర్థించారు.సంస్థ కోఆర్డినేటర్ రాజేంద్ర, మునిరత్నం కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు పోషకాహార కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత గర్భిణీ స్త్రీల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.స్థానిక ప్రజలు మరియు ఆరోగ్య సిబ్బంది ఈ కార్యక్రమాన్ని పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# పదవీ విరమణ పొందిన రాజేశ్వరి కి కలెక్టర్ సుమిత్ కుమార్ చేతులు మీదుగా ఆర్థిక సహాయం

## ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు వి శివయ్య

**ఐరాల స్వర్ణ సాగరం ఏప్రిల్ 9**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు వి. శివయ్య ఆధ్వర్యంలో మార్చి 31వ తేదీ 2026వ సంవత్సరం పదవీ విరమణ చెందిన పి.రాజేశ్వరి 2 ఏ ఎన్ ఎం వారికి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా అందించడం జరిగింది. వీరికి ప్రభుత్వం ఎలాంటి ఆర్థిక ప్రయోజనాలు ఇవ్వడం లేదు. ఇది చాలా బాధాకరం కనీసం 18 సంవత్సరాలు సర్వీస్ పూర్తయి రిటైర్ అయి ఇంటికి వట్టి చేతులతో వెలుతా ఉంటే ఎంత బాధాకరమో మనకందరికీ తెలుసు. ఇలాంటి పరిస్థితి ఏ ప్రభుత్వ ఉద్యోగికి రాకూడదని ఉద్దేశంతో మన ఏ పి జి ఇ ఎ ఉమెన్స్ వింగ్ గ్రూపులో ఆర్థిక సహాయం చేయమని పెడితే చాలామంది మంచి మనసుతో స్పందించి ఆర్థిక సహాయం అందించినారు. కలెక్టర్ దృష్టికి జిల్లాలోపనిచేస్తున్నటవంటిసెకండ్ ఏఎన్ఎంస్ గురించి ఒక రిప్రజెంటేషన్ ఇవ్వడం కూడా జరిగింది. వీరుకి పదవి విరమణ చెందితే ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సహాయం ఉండదు. అదే అంగన్వాడీ టీచర్స్ పదవి విరమణ చెందితే ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు ఇస్తాఉంది అని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం. కలెక్టర్ కి వీరి యొక్క సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరడమైనది. కలెక్టర్ సానుకూలంగా స్పందించి తప్పకుండా ప్రభుత్వానికి నివేదిక పంపుతానని తెలియజేశారు. ఆర్థిక సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షులు ఎస్ రెడ్డమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు డి.నరేష్ బాబు జిల్లా కోశాధికారి యం దేవకుమార్, చలపతి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంకు అండగా నిలవాలి

## కురుగొండ అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారం ఎనలేనిది

### రూ. 33 లక్షలతో సిసి రోడ్లు, టిడిపి కార్యాలయం ప్రారంభోత్సవం

### పాల్గొన్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

### సహకార సంఘం అధ్యక్షుడు డాక్టర్ దార అంకయ్య



స్వర్ణ సాగరం ఓజిలి ఏప్రిల్ 09:

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. మండల పరిధిలోని కురుగొండ గ్రామపంచాయతీలో టిడిపి సీనియర్ నాయకుడు, సహకార సంఘం అధ్యక్షుడు డాక్టర్ దార అంకయ్య ఆధ్వర్యంలో నిర్మించిన రూ.33 లక్షల సిసి రోడ్లు, టిడిపి కార్యాలయాన్ని గురువారం ఘనంగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం లు ప్రారంభించారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే, టిడిపి నాయకులకు ఘనస్వాగతం పలికారు. గ్రామానికి విచ్చేసిన అందరికీ డాక్టర్ అంకయ్య శాలువాలు పుష్పగుచ్చాలతో సాధన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీకు పూల కిరీటం ను సహకార సంఘం అధ్యక్షుడు దారా అంకయ్య బహుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని తెలియజేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ్తన్నారన్నారు. రాష్ట్రంలో పేద ప్రజల అందరి అభిమానాలను చూరగొంటున్న ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు నిలిచాడని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతికి గౌరవం దక్కడం ఎంతో గర్వకారణం అన్నారు. ఆంధ్రుల రాజధానిగా అమరావతిని నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నాడు ఎంతో సంతోషకరమన్నారు. అనంతరం డాక్టర్ దారా అంకయ్య మాట్లాడుతూ కురుగొండ గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల సహకారం ఎనలేనిదని తెలియజేశారు. కురుగొండ గ్రామంలో త్రాగు నీరు, సీసీ రోడ్లు, సీఎం రిలీఫ్ ఫండ్ నగదు, ఇంకా ఎన్నో ప్రజల సమస్యలను పరిష్కరిం చడంలో ఎమ్మెల్యే త్వరలో చూపడం ఎంతో గర్వకారణమన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమి ప్రభుత్వంకు కురుగొండ గ్రామ ప్రజలంతా సహాయ సహకారాలు అందించాలని చెప్పారు. కురుగొండ గ్రామపంచాయతీ అభివృద్ధికి ఎంతో సహకరిస్తున్న ప్రియతమ ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ,, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు పాడి వెంకట సుబ్బయ్య, కుందాం సహకార సంఘం అధ్యక్షులు పురుషోత్తం రాజు, ఇంచార్జి కంకణాల సత్య వరప్రసాదరావు, ఎద్దల ధనంజ యరెడ్డి, బచ్చల రవీందర్ రెడ్డి, అలిమిలి మల్లికార్జునరెడ్డి, కొండూరు ఈశ్వరరావు సుధాకర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు, శ్రీనివాసులు రెడ్డి, దాసరి నిరంజన్, షేక్ ఖలీల్, సుధాకర్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, సుబ్బారావు యాదవ్, ముసులూరు శ్రీనివాసులు, కోటేశ్వరరావు యాదవ్, మన్మధరావు, నల్లమాకుల కమలాకర్, పి రాధాకృష్ణారెడ్డి, కిష్టయ్య, పద్మమ్మ, కన్నా మని, రావి మనీ, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ







శ్రీరంగరాజపురం : స్వర్ణ సాగరం: ఏప్రిల్ 9 :

ప్రకృతి వ్యవసాయంతో రైతులకు దిగుబడే కాక, అధిక మొత్తంలో ప్రకృతి వ్యవసాయ రైతు భాస్కర్ రెడ్డి తెలిపారు.చిత్తూరు జిల్లా, శ్రీరంగరాజపురం మండలం,మంగుంట గ్రామం రైతు సాధికార సంస్థ ప్రకృతి వ్యవసాయ రైతు భాస్కర్ రెడ్డి క్షేత్రంలో మండల ఏవో అజిత మేడం గారి పరిధిలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంలో మొదటిరోజు శిక్షణ కార్యక్రమం ఏ గ్రేడ్ మోడల్ వేరుశనగ మరియు పిఎండిఎస్ అండ్ ఆర్డిఎస్ ప్రధాన పంటలు అంతర పంటలు, సహాయ పంటలు పొలంలో పరిశీలన చేసి శిక్షణ తీసుకోవడం, ఆర్ఎస్కే అధికారులు ప్రకృతి వ్యవసాయ విభాగం ఐసి ఆర్పిస్, టిఐసిఆర్పీస్, సిడిఐ, ఎఫ్ ఎం టి,ఫార్మర్ సైంటిస్ట్ హాజరయ్యారు.

# తొమ్మిదేళ్ల నిరీక్షణకు తెర

## ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చొరవతో రైతులకు 'ధాన్యం బకాయిలు అకౌంట్లో పెనుబల్లి రైతులకు అందిన రూ.70 లక్షల బకాయిలు...



కోవూరు, స్వర్ణ సాగరం, ఏప్రిల్ 9:

**బుచ్చిరెడ్డిపాలెం, ఏప్రిల్ 9:** ఏడేళ్లుగా అందని ఆశ.. అనేక మంది పాలకుల చుట్టూ తిరిగినా అందని న్యాయం.. వెరసి కష్టకాలంలో ఎదురైన పోలీసు కేసులు.. వీటన్నింటినీ పటాపంచలు చేస్తూ పెనుబల్లి రైతుల పోరాటం ఫలించింది. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రత్యేక చొరవతో రైస్ మిల్లు నుంచి రావాల్సిన రూ. 70 లక్షల పాత బకాయిలు ఎట్టకేలకు రైతుల ఖాతాల్లో చేరాయి.

బకాయిల వేధింపులు.. గత పాలకుల నిర్లక్ష్యం:మండలంలోని పెనుబల్లి గ్రామంలో ఉన్న రైస్ మిల్లు 2017లో రైతుల వద్ద నుంచి ధాన్యం సేకరించింది. అయితే అప్పటి నుంచి నేటి వరకు సుమారు 70 లక్షల రూపాయల బకాయిలను చెల్లించకుండా యాజమాన్యం రైతులను తిప్పలు పెడుతోంది. గతంలో పలుమార్లు అధికారులకు, అప్పటి నాయకులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోగా, పైగా పోలీసులతో కేసులు పెట్టించి తమను వేధించారని రైతులు ఈ సందర్భంగా కన్నీటి పర్యంతమయ్యారు...

రంగంలోకి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి :సమస్య తీవ్రతను గుర్తించిన రైతులు ఇటీవల ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. రైతుల కష్టాన్ని విన్న వెంటనే ఆమె స్పందించి, మిల్లు యాజమాన్యంతో కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ తో మాట్లాడి, తక్షణమే బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే పట్టుదలతో మిల్లు యాజమాన్యం దిగివచ్చి రైతులకు చెల్లించాల్సిన పూర్తి మొత్తాన్ని విడుదల చేసింది. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని తమకు న్యాయం చేశారని రైతుల హర్షం వ్యక్తం చేశారు..

మిన్నంటిన సంబరాలు:తమ కష్టార్జితం తిరిగి రావడంతో పెనుబల్లి రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. గురువారం గ్రామంలో మీడియా సమావేశం నిర్వహించి, స్వీట్లు పంచుకుని పండుగ చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "గతంలో ఏ నాయకుడు మా గురించి ఆలోచించలేదు. నేడు ప్రశాంతి రెడ్డి మా కష్టాన్ని తన కష్టంగా భావించి న్యాయం చేశారు. ఆమెకు, జాయింట్ కలెక్టర్ గారికి మేము రుణపడి ఉంటాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రూరల్ అధ్యక్షులు బెజవాడ జగదీష్ చేనేత ఫెడరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కెవి శేషయ్య స్థానిక నాయకులు ఉప్పాల మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# చెట్టును ఢీకొన్న కారు... తృటిలో తప్పిన పెను ప్రమాదం.







ఎస్ఆర్ పురం : స్వర్ణ సాగరం :ఏప్రిల్ 9:

ఎస్ఆర్ పురం మండలంలోని చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారి మెదవాడ సమీపంలో విద్యుత్ స్తంభాన్ని ఢీకొని అదుపుతప్పి చెట్టును ఢీకొన్న కారు. ప్రమాదవశాత్తు జరిగిన ఈ ప్రమాదంలో జరిగిన ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు లేకుండా క్షేమంగా బయటపడ్డా యువకులు. వీరు బెంగుళూరు నుండి చిత్తూరుకి ఓ నిశ్చితార్ దానికి వచ్చారు నిశ్చితార్థం చూసుకుని తర్వాత ఎస్ఆర్ పురంలో తన స్నేహితుని కలవడానికి వస్తూ ఉండగా అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొని చెట్టును ఢీకొన్నారు. కారు చెట్టును ఢీకొన్న వెంటనే కారులో బెలూన్ ఓపెన్ అవడంతో ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేక బయటపడ్డారు.... పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# జనగణనకు తొట్టంబేడు రెడీ... తొలిదశ శిక్షణకు శ్రీకారం!

## మూడు రోజుల శిక్షణలో 50 మంది ఎన్యూమరేటర్లు

### మొబైల్ యాప్‌తోనే డేటా సేకరణ -- అధికారులు అప్రమత్తం,

స్వర్ణసాగరం -తొట్టంబేడు,





దేశవ్యాప్తంగా చేపట్టనున్న 16వ జనా భా గణన (2027)ను ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహించేందుకు తొట్టంబేడు మండలంలో అధికారులు సన్నద్ధమవుతు న్నారు. ఇందులో భాగంగా తొలి దశైన గృ హాల జాబితా, గృహ వసతుల గణనపై ఎ న్యూమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్ర మాన్ని ప్రారంభిస్తున్నారు. ఈ శిక్షణను స్థానిక మహిళా జూనియర్ కళాశాలలో తాసిల్దార్ భారతి ఆధ్వర్యంలో నిర్వహించ నున్నారు.జెసి మాట్లాడుతూ... మార్చి 9 ను ంచి 11 వరకు తొలి విడత శిక్షణలో 50 మంది ఎన్యూమరేటర్లకు శిక్షణ ఇస్తామని తెలిపారు. రెండో విడతగా ఈనెల 15, 16, 17 తేదీలలో మరో 45 మందికి శిక్షణ ఇ వ్వనున్నట్లు వెల్లడించారు. జనగణన డేటా సేకరణపై పూర్తి అవగాహనతో, బాధ్యతా యుతంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు.జనగణన ప్రక్రియను పారదర్శకంగా, తప్పులేకుండా నిర్వహించాలని, ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రతి సిబ్బంది తన బాధ్యతను గుర్తించి పని చేస్తేనే కార్యక్రమం విజయవంతమవుతుందని పేర్కొన్నారు. తొట్టంబేడు మండలాన్ని ఈ ప్రక్రియలో అగ్రగామిగా నిలపాలని పిలుపునిచ్చారు.జనగణన ద్వారా సేకరించే గణాంకాలు అభివృద్ధి ప్రణాళికలకు పునాది వంటివని అధికారులు తెలిపారు. పాఠశాలలు, ఆసుపత్రులు, రహదారులు, తాగునీటి వంటి మౌలిక వసతుల అభివృద్ధికి, అలాగే సంక్షేమ పథకాలు అర్హులకు చేరడానికి ఖచ్చితమైన డేటా అవసరమని వివరించారు.ఈసారి జనాభా లెక్కలు పూర్తిగా మొబైల్ యాప్ ద్వారా సేకరించబడనున్నాయి. ప్రజలు తమ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే సదుపాయం కూడా కల్పించారు. మొదటి దశలో గృహాల వివరాలు, రెండో దశలో జనాభా వివరాలు సేకరిస్తారు.ఎన్యూమరేటర్లు తమ లాగిన్ వివరాలతో యాప్‌ను సక్రమంగా ఉపయోగించడం, డేటా ఎంట్రీ చేయడం, సర్వర్‌కు అప్లోడ్ చేయడం వంటి అంశాల్లో పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వయస్సు, విద్య, వృత్తి, సామాజిక వర్గం వంటి వివరాల్లో పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని హెచ్చరించారు.గృహ నిర్మాణం, తాగునీటి వనరు, మరుగుదొడ్డి, విద్యుత్, వంట ఇంధనం, ఇంటర్నెట్ సౌకర్యం వంటి 33 అంశాలపై సమగ్ర సమాచారం సేకరించనున్నట్లు తెలిపారు. సాంకేతిక సమస్యల పరిష్కారానికి హెల్ప్‌డెస్క్‌తో పాటు ప్రత్యేక సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

# రైతులు రారాజును చేయడమే కుటమి ప్రభుత్వా లక్ష్యం.

## మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి.

రామకుప్పం స్వర్ణసాగరం ఏప్రిల్ 9.



రైతు రారాజును చేయడమే హస్తం లోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని రామకుప్పం మండలం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు ఏ ఆనంద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మండల పరిధిలోని 90 బంధార్లపల్లి పంచాయతీ రైతు భరోసా కేంద్రంలో రైతులకు సబ్సిడీ ధరలతో ప్రభుత్వం ఇస్తున్న యూరియాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసం బాగు కోసం దశాబ్దాలుగా భూ సమస్యలతో నలిగిపోతున్న రైతును ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వాటికి నిదర్శనమే ఇటీవల వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి రైతులకు అందుబాటులో అన్ని సౌకర్యాలు కల్పించడమే కాకుండా చెప్పిన సమయానికి రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయడం కూడా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ రవి రెడ్డి, పంచాయతీ పార్టీ అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి, బూత్ ఇన్చార్జిలు నరేష్, బాలు, రైతు విభాగ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ రెడ్డి, ముఖ్య నేతలు చంద్రశేఖర్ రెడ్డి, చంద్రబాబు, ఆనందప్ప, వెంకటరెడ్డి, ఆనందప్ప, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు హరికృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ భూములను కాపాడండి

## -అక్రమ వెంచర్లను తొలగించండి

### సీపీఐ మండల కార్యదర్శి జి.పి.రామారావు

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 9:





సాగుభూములను పరిరక్షిస్తూ, అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తున్న అక్రమ వెంచర్లను వెంటనే తొలగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మండల కార్యదర్శి జి.పి. రామా రావు డిమాండ్ చేశారు.గురువారం కనిగిరి మండలం అజీస్‌పురం రెవెన్యూ పరిధిలో జరుగుతున్న అక్రమ వెంచర్లపై స్థానిక తహసిల్దార్ జయలక్ష్మిని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ అజీస్‌పురం రెవెన్యూలోని సర్వే నంబర్ 346/2ఏలో దాదాపు 50 ఎకరాల సాగుభూమిలో ప్రైవేటు వ్యక్తులు ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా వెంచర్లు వేస్తున్నారని ఆరోపించారు. పంచాయతీ, రెవెన్యూ శాఖల అనుమతులు లేకుండానే అసైన్‌మెంట్ భూములతో కలిపి ప్లాట్లు వేస్తుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు.కనిగిరి--కందుకూరు రహదారి పక్కన ఈ అక్రమ వెంచర్లు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమని విమర్శించారు. వెంటనే స్పందించి ప్రభుత్వ అనుమతులు లేని వెంచర్లను తొలగించి సాగుభూములను రక్షించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.